News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :35 | ఖమ్మం | గురువారం,మార్చి 21, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




# క్యాంటీనా... మజాకా...?

- జిల్లా సర్కార్ ఆస్పత్రి క్యాంటీన్ టెండర్ క్లోజ్...
- టెండర్ ప్రక్రియ రాకపోయినా పాత వారే కొనసాగింపు...
- టెండర్ ప్రక్రియ వచ్చేలోపు రోగులు, వారి సహాయకులకు క్యాంటీన్లో ఆహార పదార్థాలు కొని.. భుజిస్తే ఏదైనా ప్రమాదం జరిగితే దాని బాధ్యత ఎవరు..?
- ప్రభుత్వ హాస్పిటల్ క్యాంటీన్ కిచెన్లో అపరిశుభ్రం...క్యాంటీన్ చెంతని దుర్గంధ భరితపు దుర్వాసన...
- టెండర్లకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపితే ప్రాబ్లమ్స్ సాల్వ్ అంటున్న ప్రజానీకం...

సీకే న్యూస్ హైదరాబాద్ : ఖమ్మం జిల్లా సర్కార్ దవాఖాన లో క్యాంటీన్ గడువు ముగిసిన కూడా పాతవారే కొనసాగుతూ వస్తున్నారు వారు వడ్డిస్తున్న వండుతున్న ఆహార పదార్థాలు నాణ్యత లోపంతో ఉన్నాయని పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉన్నాయని ఈ లోపు అక్కడ టిఫిన్ తిన్న టీ తాగిన ఏదైనా జరగరాని ప్రమాదం ఈ ఫిబ్రవరి మాసం నుంచి మరల టెండర్ వచ్చేవరకు భోజన ప్రియులకు ఏదైనా ప్రమాదం జరిగితే.. దాని బాధ్యత క్యాంటీన్ వారా..? లేదా ప్రభుత్వం వారా...? లేక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంబంధించిన ఉన్నతాధికారులా..? అనే ప్రశ్న తలెత్తుతోంది... జిల్లా సర్కారు దవాఖానాలో క్యాంటీన్ పరిసరాలు అపరిశుభ్రంగా, దుర్గంధ భరితంగా దర్శన మిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు... క్యాంటీన్ నిర్వహణలో పలు లోటుపాట్లు ఉన్నప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం టెండర్ ప్రక్రియ అంశంలో కూడా టెండర్ దారులు పోటాపోటీగా
ఆనాటి పరిస్థితి నేపథ్యంలో అడ్వాన్సులు కానీ... ప్రభుత్వానికి చెల్లించే నెలవారీ అద్దె అంశంలో కానీ.. తలకుమించిన భారంగా నిర్వాహకులకు మెడకు పడ్డ పాముమాదిరిగా జరిగిందని సమాచారం.. అయితే ఒకవైపు టెండర్లలో అడ్వాన్స్ రూపంలో చెల్లించాల్సిన ధనము ఆకాశాన్న%శీ%టే విధంగా..మరియు నెలవారి కిరాయి రూపంలో ప్రభుత్వానికి చెల్లించే అద్దే కూడా లక్షల్లో ఉండడం వల్ల ఎప్పుడు పాతవారే టెండర్లను దక్కించు కుంటూ లాభాలురావడం లేదని. చెబుతూనే.. నష్టాలు వస్తున్నాయని చెప్పుకుంటూనే మరలవారే కొనసాగుతూ... టెండర్లను పాత వారే దక్కించుకుంటూ వస్తున్నారని విమర్శలు కూడా లేకపోలేదు.. అయితే క్యాంటీన్ నిర్వహణ అంశంలో ఎక్కడ శుచి...శుభ్రత కానీ వారు వడ్డిచ్చే టిఫిన్ కానీ ఆహార భద్రత నియమాలకు అనుగుణంగా లేవని అక్కడికి వచ్చిన జనం బాహటంగానే పేర్కొంటున్నారు... క్యాంటీన్ చుట్టూ (చార్ పయ్యా ) తోపుడుబండ్ల వ్యాపారం చేసుకునే వారే క్యాంటీన్ నిర్వహకులుగా వ్యవహరిస్తున్నారు..
నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి టెండర్ల ప్రక్రియ అంశాల్లో త్వరగా చొరవ చూపి ఎలాంటి నష్టాలు జరగకముందే... టెండర్ల ప్రక్రియను సజావుగా సాగించి అంత పారదర్శకంగా నిర్వహణ చేసినట్లయితే పొరపాట్లు గిద్దుబాట్లు ఉండవని అంటున్న ప్రజానికం...




## టెండర్ల ఆహ్వానం కోసం జిల్లా కలెక్టర్ కి లెటర్ పెట్టాం..

**ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్...**

జిల్లా ఆస్పత్రి ఆవరణలో గల క్యాంటీన్ టెండర్ ప్రక్రియ 2024 జనవరి నెల చివరితో ముగిసింది... నూతన టెండర్ల కోసం జిల్లా కలెక్టర్ కు లేఖ రాశాము.. త్వరలోనే టెండర్లను ఆహ్వానిస్తున్నాము.. మా ఉన్నతాధికారుల ఆదేశాలతో, సూచనలతో అంతా పారదర్శకంగా టెండర్ ప్రక్రియను నిర్వహిస్తాం అన్నారు....

# తెలంగాణ ఇన్‌చార్జ్ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీపీ రాధాకృష్ణన్..

## తెలంగాణ గవర్నర్లు అందరూ తమిళులే!



- రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాదె
- హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ
- ప్రస్తుతం ఝార్ఖండ్ గవర్నర్‌గా పనిచేస్తున్న రాధాకృష్ణన్

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ : తమిళిసై సౌందరరాజన్ రాజీనామాతో ఖాళీ అయిన తెలంగాణ గవర్నర్ పోస్టులో ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఇన్‌చార్జ్ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన


# కాంగ్రెస్ ప్రభుత్వం 4 నెలల్లో రూ.16,400 కోట్ల అప్పులు చేసింది



- కేసీఆర్ రూ.6.71 లక్షల కోట్ల అప్పులు చేసిందని ఆరోపిస్తున్నారని ఆగ్రహం
- నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ పెద్ద ఎత్తున అప్పులు చేసిందని విమర్శ
- కేసీఆర్ చేసిన అప్పులతో కనీసం మౌలిక సదుపాయాలు వచ్చాయన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- కాంగ్రెస్ అప్పులతో అభివృద్ధి లేదని ఆగ్రహం

వివరాలు 2లో..

# పాకిస్థాన్ గ్వాదర్ పోర్ట్‌పై ఉగ్రదాడి.. ఇద్దరు హతం



సీకే న్యూస్ హైదరాబాద్ : పాకిస్థాన్ లోని గ్వాదర్ పోర్ట్ అథారిటీ కాంప్లెక్స్ పై బుధవారం (మార్చి 20) మధ్యాహ్నం ఉగ్రవాదులు దాడి చేశారు. గ్వాదర్ పోర్ట్ తుపాకీ కాల్పు లు, పేలుడు శబ్దాలతో దద్దరిల్లిపోయింది. సాయుధ దుండగులు గ్వాదర్ పోర్ట్ అథారిటీ కాంప్లెక్స్ లోకి చొరబడి కాల్పులు జరిపారు. దీంతో పోలీసులు, భద్రతా బలగాలు సంఘటనా స్థలానికి చేరుకుని ఎదురు కాల్పులు జరిపినట్లు మక్రాన్ కమిషనర్ సయూద్ అహ్మద్ ఉమ్రాని చెప్పారు.

వివరాలు 2లో..

# ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకుంటే మిల్లులు సీజ్ చేస్తాం

## రైస్ మిల్లర్లకు మంత్రి వార్నింగ్..



సీకే న్యూస్ హైదరాబాద్ : ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకుంటే చర్యలు తప్పవని రైస్ మిల్లర్లను హెచ్చరించారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. రైతులకు అన్యాయం చేస్తే మిల్లులను సీజ్ చేస్తామన్నారు.

వివరాలు 2లో..

# బీజేపీలో చేరిన తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

- తమిళనాడు పార్టీ అధ్యక్షుడు అన్నామలై సమక్షంలో కమలం కండువా కప్పుకున్న తమిళిసై
- తిరిగి బీజేపీలో చేరడంపై వామపక్షాలు, డీఎంకే నాయకుల విమర్శలు
- ఉన్నత పదవులు నిర్వహించి, తిరిగి ప్రజాసేవలోకి రావడం కేవలం బీజేపీలోనే సాధ్యమని అన్నామలై కౌంటర్
- ఇతర పార్టీలలోని నాయకులు ఉన్నత పదవుల్లోనే ఎల్లకాలం కొనసాగాలనుకుంటారని విమర్శ




వివరాలు 2లో..

# రాష్ట్రం పరువు తీసిన వారిని ఇంటికి సాగనంపాలి

## కార్యకర్తలకు భువనేశ్వరి పిలుపు



- రాయచోటి నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన
- హాజరైన నారా భువనేశ్వరి
- టీడీపీ కార్యకర్తలతో సమావేశం
- రాయలసీమ పౌరుషం చూపించాలని పిలుపు

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ :రాష్ట్రంలో తిష్టవేసిన అవినీతిపరులను రాయలసీమ ప్రజలు పౌరుషంగా అడ్డుకోవాలని... వారి చేతిలో నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని టీడీపీ కార్యకర్తలకు చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి

# రాజోలు నియోజకవర్గంలో జనసేన జెండా మళ్లీ ఎగరాలి



- గత ఎన్నికల్లో జనసేన గెలిచిన ఒకే ఒక్క స్థానం... రాజోలు
- జనసేన టికెట్ పై ఎమ్మెల్యేగా గెలిచిన రాపాక వరప్రసాద్
- వైసీపీకి దగ్గరైన వైనం
- ఈసారి రాజోలు ప్రజల ఆదరణను మరింత పొందాలని జనసేన నేతలకు పవన్ పిలుపు

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ :గత ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున రాపాక వరప్రసాద్ ఒక్కరే గెలిచారు. రాజోలు స్థానం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన రాపాక కాలక్రమంలో వైసీపీకి దగ్గరయ్యారు. వైసీపీలో అధికారికంగా చేరకపోయినా, వైసీపీ ఎమ్మెల్యేనే అనిపించేంతగా ఆ పార్టీతో మమేకం అయ్యారు. ఈ నేపథ్యంలో, జనసేనాని పవన్ కల్యాణ్

# బీజేపీలో చేరిన తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బుధవారం బీజేపీలో చేరారు. ఆ పార్టీ తమిళనాడు అధ్యక్షుడు కె.అన్నామలై సమక్షంలో ఆమె కాషాయ కండువా కప్పుకున్నారు. తమిళిసై అంతకుముందు బీజేపీ నాయకురాలు. ఆమె తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా కూడా పని చేశారు. ఆ తర్వాత 2019లో తెలంగాణ గవర్నర్‌గా వచ్చారు. అయితే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడు నుంచి పోటీ చేసేందుకు ఆమె తెలంగాణ గవర్నర్ పదవికి, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. గవర్నర్ పదవికి రాజీనామా చేసిన తర్వాత తిరిగి బీజేపీలో చేరడంపై వామపక్ష పార్టీలు, డీఎంకే విమర్శలు గుప్పించాయి. వారి విమర్శలకు అన్నామలై గట్టి కౌంటర్ ఇచ్చారు. ఉన్నత పదవులలో ఉండి... పదవీ విరమణ తర్వాత సాధారణ పౌరుడిలా ప్రజాసేవలో తరించడం కేవలం బీజేపీలో మాత్రమే సాధ్యమని చురక అంటించారు. ఇతర రాజకీయ పార్టీల్లో ఉన్నత పదవులు అస్సలు వదులుకోరని... ఎందుకంటే వారికి రాజకీయాలు అంటే కేవలం ఉన్నత పదవులు మాత్రమేనని విమర్శించారు. తమిళిసై సౌందరరాజన్ గవర్నర్‌గా బాగా పని చేశారని... ఆ పదవికి రాజీనామా చేసి తిరిగి రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలనుకోవడం ఆమెకు ప్రజల మీద ఉన్న ప్రేమను తెలియజేస్తోందన్నారు. అదే సమయంలో ఆమె మళ్లీ బీజేపీలో చేరడం ద్వారా పార్టీ పట్ల ఆమె నిబద్ధతను తెలియజేస్తోందన్నారు. మోదీ మూడోసారి ప్రధానిగా అయ్యేందుకు దోహదపడాలని ఆమె భావిస్తున్నారన్నారు.

# రాష్ట్రం పరువు తీసిన వారిని ఇంటికి సాగనంపాలి

- మొదటి పేజి తరువాయి

పిలుపునిచ్చారు. రాయచోటి నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా కార్యకర్తలతో భువనేశ్వరి మాట్లాడారు. చంద్రబాబు పాలనలో సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ గా పేరుపొందిన ఏపీ నేడు అప్పుల ఆంధ్రప్రదేశ్ అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని వైసీపీ ప్రభుత్వం నిలబెట్టిందని విమర్శించారు. గతంలో ఏపీలో ఉన్న పరిశ్రమలన్నీ ప్రక్కనున్న రాష్ట్రాలకు తరలివెళ్లిపోయాయని, యువతకు ఉద్యోగావకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని భువనేశ్వరి పేర్కొన్నారు.
"టీడీపీ పాలనలో ఏపీకి పెట్టుబడులు వస్తే... నేడు ఆ కంపెనీలు ఏపీని వదిలి పారిపోతున్నాయి. రాష్ట్ర సచివాలయాన్ని సైతం తాకట్టు పెట్టి, అప్పులు తెచ్చి ఆ అప్పులను మన నెత్తిమీద వేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులను గత ఐదేళ్లుగా అనేక ఇబ్బందులకు గురిచేశారు. దేశంలోనే రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని మార్చారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు రాయలసీమ కార్యకర్తలు పౌరుషంగా బయటకు రావాలి. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు నడుం బిగించాలి. ఎవరు ఎదురొచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొని పోరాడాలి... తెలుగుదేశం జెండాను ఎగరేయాలి.
చంద్రబాబు ఏం చేస్తారో అవే చెబుతారు. 2024లో మన ప్రభుత్వం వచ్చిన వెంటనే యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి, రైతులకు సంవత్సరానికి రూ.20 వేల పెట్టుబడి సాయం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు నెలకు రూ.1,500, చదువుకునే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15 వేలు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సదుపాయం అందిస్తామని చంద్రబాబు చెప్పారు. మహిళలు కూడా చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో అలుపెరుగని పోరాటం చేశారు. పోలీసులు ఇబ్బందులు పెట్టినా ఎక్కడా వెనకడుగు వేయకుండా మా కుటుంబానికి అండగా నిలిచారు. ప్రతి ఒక్కరికీ మేం రుణపడి ఉంటాం. వచ్చే ఎన్నికల్లో మహిళలు కూడా తమ వంతు తెలుగుదేశంపార్టీ విజయానికి కృషి చేయాలి" అని భువనేశ్వరి అన్నారు.

# రాజకీయ హత్యలపై ఈసీ కన్నెర్ర

ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చాక గత రెండ్రోజుల్లో రాష్ట్రంలో జరిగిన రాజకీయ హింసాత్మక ఘటనలను ఎన్నికల కమిషన్ తీవ్రంగా పరిగణించింది. ప్రకాశం, నంద్యాల జిల్లాల్లోని గిద్దలూరు, ఆళ్లగడ్డలో జరిగిన రాజకీయ హత్యలు, మాచర్లలో ఒక రాజకీయ పార్టీకి చెందిన వాహనం తగులబెట్టడంపై నివేదిక ఇవ్వాలని సంబంధిత జిల్లాల ఎస్పీలను ఆదేశించింది. సీఈసీ అనుమతిస్తేనే డీఎస్సీ పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేసింది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) ముఖేశ్‌కుమార్ మీనా బుధవారమిక్కడ అమరావతి సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. 'ఆళ్లగడ్డ, గిద్దలూరుల్లో రెండు హత్యలు జరిగాయి. మాచర్లలో ఓ రాజకీయ పార్టీకి చెందిన కారును తగులబెట్టారు. దీనిపై ప్రకాశం, నంద్యాల, పల్నాడు జిల్లాల ఎస్పీలను గురువారం సాయంత్రం నాలుగు గంటలకు సీఈవో కార్యాలయానికి రమ్మన్నాం. ఆయా సంఘటనలు ఎలా జరిగాయి.. పోలీసు దర్యాప్తులో ఏం తేలింది.. పరిస్థితిని ఎందుకు నియంత్రించలేకపోయారు తదితర వివరాలతో వచ్చి వివరణ ఇవ్వాలని ఆదేశించాం. ఆ ఎస్పీలు ఇచ్చిన నివేదికలు, వివరణలు పరిశీలించి సీఈసీకి పంపుతాం. కమిషన్ ఆదేశాలను బట్టి చర్యలు ఉంటాయి. రాజకీయ హింసను ఎవరూ ప్రోత్సహించొద్దు. ఎన్నికలు రాజకీయ హింసరహితంగా జరపాలని నిర్ణయించాం. ప్రధానమంత్రి పాల్గొన్న టీడీపీ-జనసేన-బీజేపీ సభలో భద్రతా వైఫల్యం మా పరిధిలోకి రాదు. దానిపై మాకు ఫిర్యాదులు వచ్చాయి. వాటిని కేంద్ర హోం శాఖ కార్యదర్శికి పంపాం. ప్రస్తుతం అది ఆ శాఖ పరిధిలో ఉంది' అని తెలిపారు. ఇంకా ఏం చెప్పారంటే..

**డీఎస్సీ వాయిదాపై తలోమాట**

ఈ నెల 30వ తేదీ నుంచి జరిగే డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని కొందరు, వాయిదా వేయవద్దని మరికొందరు అభ్యర్థులు పెద్దఎత్తున మా కార్యాలయానికి మెయిల్స్ పంపారు. ఈ పరీక్షలకు దాదాపు 4.72 లక్షల మంది అభ్యర్థులు హాజరవుతున్నారు. వారి నుంచి వాయిదా వేయాలంటూ నాకు పెద్దఎత్తున ఫోన్లు, మెయిల్స్ వస్తున్నాయి. ప్రతినిధి బృందాలు విజ్ఞాపనలను సమర్పించాయి. డీఎస్సీ నిర్వహణకు సంబంధించి విద్యాశాఖ నుంచి వచ్చే ప్రతిపాదనలను రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ ద్వారా సీఈసీకి పంపిస్తాం. వీటిపై కమిషన్ తీసుకునే నిర్ణయాన్ని బట్టి తదుపరి చర్యలు తీసుకుంటాం. సీఈసీ అంగీకరిస్తేనే డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తాం. లేకపోతే వాయిదానే. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున వలంటీర్లను ప్రభుత్వ పథకాల పంపిణీకి పంపవచ్చా లేదా అనే విషయం కూడా కమిషన్ దృష్టిలో ఉంది. దీనిపై ఆదేశాలు వెలువడతాయి. అలాగే ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినందుకు మేం పక్కకు తప్పించిన వలంటీర్లను, రాజీనామా చేసిన వలంటీర్లను పోలింగ్ ఏజెంట్లుగా రాజకీయ పార్టీలు నియమించుకోవచ్చా లేదా అనే అంశంపై త్వరలో స్పష్టత ఇస్తాం. సరైన సమయంలో నిర్ణయం చెబుతాం.

**ప్రజాప్రతినిధులతో ఉద్యోగులు తిరగొద్దు..**

ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే కోడ్ అమల్లోకి వచ్చింది. ప్రభుత్వ భవనాలపై ఉన్న రాజకీయ నేతల ఫొటోలు, ప్రకటనలను తొలగించాలని ఆదేశించాం. ప్రజాప్రతినిధులతో ప్రభుత్వ ఉద్యోగులు ఎవరూ తిరగకూడదు. రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమలవుతోంది. అనుమతి లేకుండా రాజకీయ పార్టీలు ప్రచారాలు, రోడ్‌షోలు చేయడానికి వీల్లేదు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయి. అన్ని ఉల్లంఘనలకు సంబంధించి మూడ్రోజుల్లో 385 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆస్తుల ధ్వంసానికి సంబంధించి 94 కేసులు, వాహనాలు, లౌడ్ స్పీకర్ల దుర్వినియోగంతో పాటు చట్టవిరుద్ధమైన సమావేశాలు, ఓటర్లను ప్రేరేపించడానికి సంబంధించి 37 కేసులు నమోదయ్యాయి. నిబంధనలు ఉల్లంఘించిన వలంటీర్లు, కాంట్రాక్టు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులపై ఫిర్యాదులు వస్తే.. మంగళవారం వరకు 46 మందిపై చర్యలు తీసుకున్నాం. తప్పులు చేసిన వలంటీర్లను, కాంట్రాక్టు ఉద్యోగులను ఉద్యోగం నుంచి తప్పించాం. ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేశాం. ఏదైనా పార్టీకి అనుకూలంగా ఉద్యోగులు వ్యవహరిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. ఇప్పటికే కొందరిపై పెట్టాం. 40 కేసులు వలంటీర్లపైనే నమోదయ్యాయి. శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాల్లో ఒక్కో వీఆర్వోను బుధవారం సస్పెండ్ చేశాం. అదే విధంగా ప్రకాశం జిల్లా జడ్పీసీఈవో, డీపీవోలపై ఫిర్యాదులు వచ్చాయి. వాటిని ఆ జిల్లా కలెక్టర్‌కు పంపాం. మంగళగిరి తహసీల్దార్‌గా పని చేసి ప్రస్తుతం నా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రాంప్రసాద్ గతంలో నా వద్దే పనిచేశారు. ఆయన డ్రాఫ్టింగ్ బాగా చేస్తారు. ఆయనపై ఎలాంటి ఆరోపణలు లేవు. నా పర్యవేక్షణలో ఉన్నారు.

**భారీగా బ్యానర్లు తొలగించాం..**

గత మూడ్రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగులు, రాజకీయ నేతల ఫొటోలు, ప్రకటనలు అన్నీ కలిపి 1.99 లక్షల మేరకు తొలగించాం. వీటిలో 12,400 గోడరాతలు, 92 వేల పోస్టర్లు, 62 వేల బ్యానర్లు, 39 వేల ఇతర ఐటెమ్స్‌ను తీసివేశాం. అదే విధంగా ప్రైవేటు స్థలాల్లో ఉన్న 1.15 లక్షల హోర్డింగులు తొలగించాం. రూ.3.39 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్ పట్టుకున్నాం. ఇందులో ఒక్క మద్యం విలువే రూ.1.69 కోట్లు. మద్యం ఉత్పత్తి, విక్రయాలపై దృష్టిపెట్టాం. లిక్కర్ నిల్వలకు సంబంధించి సీ-విజిల్ యాప్ ద్వారా 1,307 ఫిర్యాదులు వచ్చాయి. ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేస్తే 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటాం. ఇప్పటి వరకు 74 శాతం సమస్యలను పరిష్కరించాం. ఈ యాప్ ద్వారా ఎవరైనో ఫొటో, వీడియో తీసి పంపవచ్చు. ప్రస్తుతం 173 ఫ్లయింగ్ స్క్వాడ్లు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీల్లో పాల్గొంటున్నాయి. సమావేశాలు, ఇంటింటి ప్రచారానికి అనుమతుల కోసం సువిధ యాప్ ద్వారా 398 దరఖాస్తులు వచ్చాయి.

**'సిద్ధం'ను పీకేశారు**

రాష్ట్రమంతా హోర్డింగులను కబ్జా చేసి 'సిద్ధం' పేరిట వైసీపీ కట్టిన హోర్డింగులను అధికారులు తొలగించారు. గడచిన రెండు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర రహదారులు, ప్రధాన కూడళ్లలోని బస్‌స్టాపలలో మరో రాజకీయ పక్షానికి అవకాశం ఇవ్వకుండా 'సిద్ధం' పేరిట వైసీపీ సైన్‌బోర్డులతో నింపేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఎన్నికల షెడ్యూల్ రావడంతో భారీ హోర్డింగులు, ప్రజారవాణా సంస్థల ప్రకటనల బోర్డులు, ఇతర ప్రైవేటు సైన్ బోర్డులను రాజకీయ పార్టీలన్నిటికీ సమానంగా ఇవ్వాలని ఈసీ ఆదేశించింది. దీంతో తమకు 27,648 హోర్డింగులకు అనుమతివ్వాలని వైసీపీ మంగళవారం కమిషన్‌ను కోరింది. అయితే అప్పటికే ఆయా హోర్డింగులను తొలగించాలని ఎన్నికల సంఘం అధికార యంత్రాంగానికి ఆదేశాలిచ్చింది. దీంతో బుధవారం జాతీయ, రాష్ట్ర రహదారులు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన సైన్ బోర్డులన్నిటినీ అధికారులు తొలగించారు. అలాగే గ్రామ/వార్డు సచివాలయాల్లో ఎక్కడా ముఖ్యమంత్రి జగన్ బొమ్మ కనిపించకుండా అధికారులు తీసేశారు. ఆ సచివాలయాలకు అతికించిన పోస్టర్లను తొలగించారు.

# ఒక్క చాన్స్ ఇస్తే అథఃపాతాళానికి తొక్కేశాడు

- మొదటి పేజి తరువాయి

'బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేశ్' కార్యక్రమంలో పాల్గొన్నారు. నారా లోకేశ్ మాట్లాడుతూ.. జగన్ అరాచకపాలనతో ఏపీ బ్రాండ్ నాశనమైందని ఆందోళన వ్యక్తం చేశారు. "జే ట్యాక్స్, కక్షపూరిత విధానాల కారణంగా రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చే అమర్‌రాజా వంటి ఎన్నో పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. జగన్ దెబ్బకు ఏపీలో తప్ప వెనుకబడిన రాష్ట్రాలకైనా వెళతామనే పరిస్థితికి పారిశ్రామికవేత్తలు వచ్చారు. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. దేశంలో వాక్సిన్‌ల తయారీలో అగ్రగామిగా ఉన్న భారత్ బయోటెక్ సంస్థ ఏపీని కాదని ఒడిశాలో యూనిట్‌ను ఏర్పాటు చేసుకుంది. రాష్ట్ర ఖజానాకు పన్నుల రూపంలో అత్యధిక ఆదాయాన్ని అందించే అమర్‌రాజాను వేధించడంతో ఆ కంపెనీ యాజమాన్యం తెలంగాణకు వెళ్లిపోయింది. వీటివల్ల అంతిమంగా నష్టపోయింది నిరుద్యోగ యువతే. రాష్ట్ర ప్రజలు వీటన్నింటినీ గమనంలో ఉంచుకుని అరాచక విధానాలకు చెక్ పెట్టేలా ఆలోచించి ఓటెయ్యాలి" అని లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

**చంద్రబాబు ప్రగతి ఇదీ**

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ప్రాధాన్యం ఇచ్చారని నారా లోకేశ్ తెలిపారు. ఒక్కొక్క జిల్లానూ ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేశారన్నారు.
అనంతపురంలో ఆటోమొబైల్, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, కర్నూలులో సోలార్ ఎనర్జీ, విశాఖలో ఐటీ, గోదావరి జిల్లాల్లో ఆక్వా, పామాయిల్ రంగాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఫలితంగా చంద్రబాబు హయాంలో 40 వేల పరిశ్రమలు, 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయని జగన్ ప్రభుత్వమే చెప్పిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వాన్ని ముందుకు నడిపించాలన్నది టీడీపీ ధ్యేయంగా పెట్టుకుందని తెలిపారు. "అభివృద్ధి చేయకుండా ఎడాపెడా అప్పులు చేస్తూ పోతే ఆ భారమంతా అంతిమంగా రాష్ట్ర ప్రజలే మోయాలి. ఇప్పుడు ఏపీలో జరుగుతున్న తంతు ఇదే. సంక్షోభాలను సవాల్‌గా స్వీకరించి అభివృద్ధికి బాటలు వేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య." అని లోకేశ్ చెప్పారు.

**మాఫియా లేకుంటే పెద్దిరెడ్డికి ఓటమే: అచ్చెన్నాయుడు**

అమరావతి: 'మాఫియాతో పొత్తు లేకుండా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిలబడలేరు. స్వేచ్ఛగా పోలింగ్ జరిగితే పుంగనూరులో ఓడిపోతారు. అలాంటి పెద్దిరెడ్డి, చంద్రబాబుపై అహంకారపూరితంగా నోరు పారేసుకుంటారా?' అంటూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో మండిపడ్డారు. చంద్రబాబు రాజకీయ వికలాంగుడంటూ పెద్దిరెడ్డి చేసిన విమర్శలపై ఆయన ఘాటు గా స్పందించారు. 'పెద్దిరెడ్డి ఎన్నో హత్యలు చేయించారు. వారి కుటుంబాల చేతిలో పెద్దిరెడ్డి ఏదో ఒకరోజు వికలాంగుడౌతారు. అతని అంతరాత్మ అదే చెపుతున్నట్లుం ది. అందుకే పెద్దిరెడ్డి తన స్థితిని చంద్రబాబుకు అంటకట్టి నోరుపారేసుకుంటున్నా రు.' అని అచ్చెన్న ఆగ్రహించారు.

**లోకేశ్ కాన్వాయ్ తనిఖీ**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కాన్వాయ్‌ను పోలీసులు తనిఖీ చేశారు. ఉండవల్లిలోని తన నివాసం నుంచి లోకేశ్ బుధవారం ఉదయం ఎన్నికల ప్రచారానికి బయలుదేరుతూ కరకట్ట రోడ్డు ఎక్కగానే పోలీసులు ఆయన కాన్వాయ్‌ను నిలిపివేశారు. కోడ్ నేపథ్యంలో తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. దీంతో ఆయన కాన్వాయ్‌ని ఆపించి అన్ని వాహనాలను చెక్ చేసుకోవచ్చునంటూ సహకరించారు.

# పాకిస్థాన్ గ్వాదర్ పోర్ట్‌పై ఉగ్రదాడి.. ఇద్దరు హతం

- మొదటి పేజి తరువాయి

ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతం అయినట్లు తెలిపారు. దీంతో గ్వాదర్ పోర్టు సమీపంలో పేలుడు కూడా సంభవించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇంకా కాల్పులు కొనసాగుతున్నట్లు సమాచారం. గ్వాదర్ పోర్ట్ అరేబియా సముద్రంలో కీలకమైన చమురురవాణామార్గం అయిన హార్ముజ్ జలసంధి సమీపంలో ఉంది. ఇది బిలియన్ల విలువైన చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ కి డీప్ వాటర్ పోర్ట్. రోడ్లు, ఇంధన ప్రాజెక్టులను కలిగి ఉంది. చైనా అధ్యక్షుడు జి జిన్ పింగ్ బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ లో భాగం కూడా. ఈ ప్రాంతంలో దశాబ్దాలుగా వేర్పాటు వాద తిరుగుబాటు జరుగుతోంది. గ్వాదర్ ను అభివృద్ధి చేయడంతో సహ ఖనిజాలు అధికంగా ఉన్న బలూచిస్తాన్ లో చైన తన బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ కింద భారీగా పెట్టుబడులు పెట్టింది. చైనా లక్ష్యాలపై గతంలో పాకిస్థాన్ లోని పలు ఉగ్రవాద గ్రూపులు దాడి చేశాయి. 2023 ఆగస్టులో వేర్పాటు వాద బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ.. గ్వాదర్ లో చైనా కార్మికుల కాన్వాయ్ పై దాడులు చేశారు. ఆ తర్వాత బుధవారం (మార్చి 20) ఉగ్రదాడి జరిగింది. దీంతో పోలీసులు, భద్రతా సిబ్బంది అప్రమత్తం అయ్యాయి.

## తెలంగాణ ఇన్‌చార్జ్ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీపీ రాధాకృష్ణన్..

- మొదటి పేజి తరువాయి

ప్రమాణస్వీకార కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదె ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.తమిళిసై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేసిన నేపథ్యంలో రాధాకృష్ణన్‌కు కూడా ఆ బాధ్యతలు అప్పగించారు. కాగా, రాధాకృష్ణన్ గతేడాది ఫిబ్రవరిలో ఝార?ండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. తమిళనాడుకు చెందిన రాధాకృష్ణన్ గతంలో ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. కాగా, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు నియమితులైన గవర్నర్లు అందరూ తమిళనాడు వారే కావడం గమనార్హం.

## కాంగ్రెస్ ప్రభుత్వం 4 నెలల్లో రూ.16,400 కోట్ల అప్పులు చేసింది

కేసీఆర్ ప్రభుత్వం రూ.6.71 లక్షల కోట్ల అప్పులు చేసిందని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారని... కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాలుగు నెలల కాలంలోనే రూ.16,400 కోట్ల అప్పులు చేసిందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఈ అప్పులకు తోడు అనధికారికంగా కార్పోరేషన్ల పేరుతో అప్పును రెండింతలు చేశారని ఆరోపించారు. వీటిని బడ్జెట్‌లో కూడా చూపించరన్నారు. కేసీఆర్ చేసిన అప్పులతో కనీసం మౌలిక సదుపాయాలు వచ్చాయని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులతో అభివృద్ధి ఊసు లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్యారెంటీల గారడీ నడుస్తోందని ఎద్దేవా చేశారు. ఈ నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పుల మీద శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## దేశ ప్రజలకు నేనిచ్చే సందేశం ఇదే

- మొదటి పేజి తరువాయి

నిర్వహించానని అన్నారు. దిగువ స్థాయి కోర్టులను బలోపేతం చేస్తే న్యాయవ్యవస్థతో ప్రజల సంబంధాలు మెరుగవుతాయన్నారు. న్యాయవ్యవస్థలో విధానపరమైన మార్పుల కోసం జిల్లా జడ్జీల సలహాలు, సూచనలు స్వీకరించానని తెలిపారు. త్వరలో ఏకంగా వెయ్యి మంది జడ్జీలతో సమావేశం నిర్వహించబోతున్నట్టు చెప్పారు.

## కడప జిల్లాలో 11 మంది వాలంటీర్లపై వేటు

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారి పట్ల ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరిస్తోంది. తాజాగా, కడప జిల్లా జమ్మలమడుగు పరిధిలో 11 మంది వాలంటీర్లపై వేటు పడింది. మైలవరం మండలం దొమ్మర నంద్యాలకు చెందిన 11 మంది వాలంటీర్లను విధుల నుంచి తొలగించారు. ఈ నెల 17న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రచారంలో వాలంటీర్లు పాల్గొన్నట్టు గుర్తించారు. ఆ విషయం నిర్ధారణ కావడంతో వాలంటీర్ల తొలగింపుపై మైలవరం ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు. అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలోనూ నలుగురు వాలంటీర్లను తొలగించారు. వీరు వైసీపీ కండువాలు, టోపీలు ధరించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్టు తేలింది. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం ఉణదుర్రులో 9 మంది వాలంటీర్లపై చర్యలు తీసుకున్నారు. వైసీపీ అభ్యర్థి తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఈ వాలంటీర్లను విధుల నుంచి తొలగించారు.
అటు, పల్నాడు జిల్లాలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన మైదవోలు వీఆర్‌ఏపై వేటు వేశారు. వీఆర్‌ఏ నాగేశ్వరరావు వైసీపీ నేతల సమావేశంలో పాల్గొన్నట్టు నిర్ధారణ కావడంతో అతడిపై చర్యలు తీసుకున్నారు. సత్యసాయి జిల్లాలో రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్న కదిరి ప్రభుత్వ పాఠశాల సీనియర్ అసిస్టెంట్ శివప్రసాద్ ను, పుట్టపర్తి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు రామాంజనేయులును సస్పెండ్ చేశారు. ఈ మేరకు డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు.

## ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకుంటే మిల్లులు సీజ్ చేస్తాం

- మొదటి పేజి తరువాయి

పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో కోమటిరె డ్డిని కలిశారు రైతులు. ధాన్యానికి గిట్టుబా టు రేటు రావడం లేదని తెలిపారు. దీంతో మిల్లర్లతో ఫోన్ లో మాట్లాడిన మంత్రి... క్వింటాకు మూడు వేలు రేటు ఇవ్వాలని ఆదేశించారు. అవసరమైతే ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు.గత ప్రభుత్వం జగన్ దగ్గర మోకరిల్లి కృష్ణా,గోదావరి నీళ్లను ఆంధ్రాకు తరలించిందన్నారు కోమటిరెడ్డి. దక్షిణ తెలంగాణను కేసీఆర్ నాశనం చేశారని విమర్శించారు.

## రాజోలు నియోజకవర్గంలో జనసేన జెండా మళ్లీ ఎగరాలి

- మొదటి పేజి తరువాయి

ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రానున్న ఎన్నికల్లో రాజోలు నియోజకవర్గంలో మళ్లీ జనసేన జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించిన ఆ నియోజకవర్గ ఓటర్లు నాడు చూపించిన ఆదరణను ఈసారి మరింత పొందాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రాజోలు ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని మాటిచ్చారు. ఇవాళ మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయంలో పవన్ కల్యాణ్ తో రాజోలు జనసేన నియోజకవర్గ నేతలు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వరప్రసాద్ సమావేశం అయ్యారు. రాజోలు నియోజకవర్గ పరిస్థితులపై చర్చించారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా అనుసరించాల్సిన విధానాలను పవన్ వారికి వివరించారు.

# జనంతో మమేకం బస్సు యాత్రలు

● పాదయాత్ర తరహాలో మళ్లీ సీఎం జగన్ బస్సు యాత్రలు!!

**20 మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వ్యూహాల ముందు ఎల్లో కూటమి వ్యూహాలు దూది పింజల్లా తేలిపోతున్నాయి. సీఎం జగన్ రాజనీతిలో పండిపోయారు. చాణక్యుడు, తిమ్మరుసును మించి వ్యూహాలు పన్నుతున్నారు. మొదటి దశలోనే ఏపీలో ఎన్నికలు ఈసీ నిర్వహిస్తుందని అందరూ అంచనా వేశారు. కానీ. సీఈసీ నాలుగో దశలో ఆంధ్రప్రదేశ్ ఎన్నికలను పెట్టింది. అనుకున్నదాని కంటే నెల రోజులు ఎక్కువ సమయం. కానీ.. సీఎం జగన్ ఆ సమయాన్ని ప్రజల మధ్య గడపాలని నిర్ణయించుకున్నారు.
ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని భావించి బస్సు యాత్ర చేపట్టారు. నాలుగు సిద్ధం సభలతోనే ఎల్లో కూటమి పునాదులు కదిలించారు సీఎం జగన్. అదే బస్సు యాత్రంతో దాదాపు నెల రోజులు ప్రజల్లో ఉంటే ఎలా ఉంటుందో ఇది చదివే వారి ఊహాకే వదిలేస్తున్నాను. 'మేమంతా సిద్ధం' పేరుతో వైఎస్ జగన్ తీసుకున్న బస్సు యాత్ర నిర్ణయం ఎల్లో కూటమి పునాదులను కూడా మిగల్చదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.
ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నిర్వహించే ఈ బస్సు యాత్ర వైఎస్ఆర్ సీపీ కార్యకర్తల్లో నయా జోష్ నింపే అవకావముంది.

# వైసీపీ బస్ యాత్ర షెడ్యూల్ విడుదల

వైస్సార్సీపీ అధినేత,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

**20 మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**

శ్రీ వైస్ జగన్ మోహన్ రెడ్డిగారి బస్ యాత్ర షెడ్యూల్ వివరాలు.
27 మార్చ్ :
ప్రొద్దుటూరు ఇడుపులపాయ వయ కమలాపురం.
28మార్చ్:
నంద్యాల వయ ఆళ్లగడ్డ.
29మార్చ్:
నంద్యాల,పాణ్యం,కర్నూల్.
30 మార్చ్-
కర్నూల్,కోడుమూరు ఏఎమ్మిగనోర్.
31మార్చ్:
అనంతపురం,అధోని,ఆలూర్,రాయదుర్గ,
ఏకళ్యాణదుర్గం.
01 ఏప్రిల్-
హిందూపూర్, కళ్యాణదుర్గమ్ వయ మడకశిర,పెనుగొండ,హిందూపూర్.
02 ఏప్రిల్:
చిత్తూర్, మదనపల్లె,కుప్పం,ఏచిత్తూర్.
03 ఏప్రిల్:
తిరుపతి:పూతలపట్టు,చంద్రగిరి వయ తిరుపతి.
04 ఏప్రిల్ :
నెల్లూరు, వెంకటగిరి,గూడూరు వయ నెల్లూరు.
05 ఏప్రిల్:
ఒంగోలు-కొవ్వూరు,కావాలి,వయ ఒంగోలు.
05 ఏప్రిల్:
బాపట్ల వయ చీరాల.
06 -ఏప్రిల్:
నరసరావుపేట-పర్చూర్ చిలకలూరిపేట వయ నరసరావుపేట.
07 ఏప్రిల్:గుంటూరు-సత్తెనపల్లి,పెద్దకురపాడు,వయ గుంటూరు.
08ఏప్రిల్:
విజయవాడ-తెనాలి, మంగళగిరి,వయ విజయవాడ.
09 ఏప్రిల్:
ఉగాది పండుగ రోజు
విజయవాడలో మేనిఫెస్టో విడుదల.
వైస్ జగన్ మోహన్ రెడ్డి గారి బస్ యాత్ర
షెడ్యూల్ ఇది..

# కోలాహాలంగా మత్స్యశాఖ ఎన్నికలు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 20** మఠంపల్లి మండల కేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు స్థానిక ఎన్నికలు ల తలపిస్తున్నాయి చింతల చంద్రయ్య బావి కి సమీపంలో ముదిరాజ్ ల సొసైటీ భవన్లో నేడు ఉదయం నుండి ఎన్నికలు జరుగుతున్నాయి సంఘంలో మొత్తం 281 మంది సభ్యులు ఉండగా అందులో పది మంది ఇప్పటికీ కాలం చేశారని సమాచారం మిగిలిన వారు పోలింగ్లో పాల్గొంటున్నారు ఇప్పటివరకు 80 శాతం పోలింగ్ పూర్తయిందని అక్కడ ముదిరాజ్ మహిళలు పురుషులు, హెూరాహెూరీగా గుర్తులు ప్రసారం చేస్తు సందడి వాతావరణం నెలకొంది ఇందులో తొమ్మిది మంది డైరెక్టర్లు ఎన్నిక జరగగా అందులోని సభ్యులు అధ్యక్షుడు ఉపాధ్యక్షులు సెక్రటరీ కోశాధికారి లను ఎన్నుకోవడం జరుగుతుంది.పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారు

# శ్రీ సీతా రాములు స్వామి గుడి ప్రతిష్ట పూజా కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్.





**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**వేంసూరు మండలం భీరాపల్లి గ్రామం లో బుధవారం శ్రీ సీతా రాముల స్వామి గుడి ప్రతిష్ట పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొని పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం భక్తులు తో కలిసి అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు అధికంగా పాల్గొన్నారు.

# వి.పి.ఆర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన పలువురు గూడూరు మండలం చెన్నూరుకు చెందిన ముఖ్య నాయకులు



**తిరుపతి జిల్లా గూడూరు ప్రతినిధి:**నెల్లూరు పార్లమెంట్ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ పాశం సునీల్ కుమార్ సమక్షంలో చెన్నూరుకు చెందిన పలువురు ముఖ్య నాయకులు టీడీపీలో చేరారు. బుధవారం నెల్లూరులోని వి.పి.ఆర్ నివాసానికి చేరుకున్న వారు.. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , పాశం సునీల్ కుమార్ ని భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. నాయకులు అల్లూరు కరుణాకర్‌రెడ్డి,యల్లసిరి శ్రీనివాసులురెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రవీంద్రరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, ముప్పాల సుధాకర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, యదనపర్తి జనార్ధన్‌రెడ్డి, కందలి దశరధరామిరెడ్డి, మురళీ రెడ్డి, శేషిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రహంతుల్లా, రామ్మోహన్, శ్రీధర్‌రెడ్డికి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వేమిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చి నెల్లూరు జిల్లాను అభివృద్ధి చేయగల సత్తా ఒక్క వి.పి.ఆర్ కే ఉందన్నారు. ప్రజలందరూ గమనించి మన అందరి నాయకుడిగా వేమిరెడ్డి విజయానికి కృషి చేయాలని సూచించారు. గూడూరు ఎమ్మెల్యేగా పాశం సునీల్ కుమార్‌ను గెలిపించుకుంటామని వారు స్పష్టం చేశారు.

# రైతు,కూలీలను ఆప్యాయంగా పలుకరించిన మంత్రి జూపల్లి

● రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ పట్టణ శివారులో బుధవారం ఉదయం వాకింగ్ దారి మధ్యలో ఆగి వేరుశనగ రైతులు, వ్యవసాయ కూలీలను ఆప్యాయంగా పలకరించిన మంత్రి జూపల్లి. అనంతరం ఆయన వారితో మాట్లాడుతూ వేరుశనగ పంట దిగుబడి, మద్దతు ధర, కూలీ రేట్లను అడిగి తెలుసుకున్నారు అనంతరం రైతులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. కొల్లాపూర్ పట్టణంలోని తమ కాలనీలో నల్లా నీరు సక్రమంగా సరఫరా చేయడం లేదని, కొన్ని రోజులుగా నీరు రుచి, వాసన మారిపోయి వస్తుందని మంత్రికి వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన లిమంత్రి జూపల్లి కృష్ణారావు కి సంబంధిత అధికారులకు ఫోన్ చేశారు. నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వాటర్ ట్యాంక్ లను శుభ్రపర్చాలని ఆదేశించారు. మంత్రి జూపల్లి స్వయంగా తమ సమస్యలను విని పరిష్కరిస్తానని తెలుపడంతో రైతులు, కూలీలు సంతోషం వ్యక్తం చేశారు

**సహజసిద్ధమైన కల్లునే విక్రయించాలి**

మార్గ మధ్యలో కల్లు విక్రయిస్తున్న గీత కార్మికుడి దగ్గరికి వెళ్లి మంత్రి జూపల్లి ఆయనను పలకరించారు. ఔషధగుణాలు, పోషకాలు, విటమిన్లు కలిగి తాటికల్లు ఆరోగ్యానికి మేలు చేస్తుందని, చెట్టుపై నుంచి తీసే సహజ సిద్ధమైన కల్లునే విక్రయించాలని గీత కార్మికుడికి సూచించారు. అట్ల కాకుండా రసాయనాలు కలిపి కల్తీ కల్లు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండల, పట్టణ ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పదేళ్లు దాటిన చిన్నారులకు ఉచితంగా జీరో అకౌంట్ ఓపెన్ చేసుకోవాలి..



● తల్లాడ సీఎస్పీ నిర్వాహకురాలు నిర్మల

**ఖమ్మం/ తల్లాడ మార్చి 20 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ )**తల్లాడ మండలంలో పదేళ్లు దాటిన చిన్నారులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉచితంగా జీరో అకౌంట్ అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కస్టమర్ సర్వీస్ పాయింట్ నిర్వాహకురాలు సంఘసాని నిర్మల తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈ అకౌంట్ కోసం పిల్లల ఆధార్ కార్డు, తల్లి లేదా తండ్రి ఆధార్ కార్డు, స్టడీ కండక్ట్ జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు అందజేయాలని సూచించారు. 18 ఏళ్లు పైబడిన వారికి కూడా జీరో అకౌంట్ ఇస్తున్నామని, వారు కూడా ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు తెచ్చుకోవాలని వివరించారు. వీటితోపాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లు చేస్తున్నామని తెలిపారు. సురక్ష బీమాకు 20 రూపాయలు, జీవనజ్యోతికి 436 రూపాయలు చెల్లిస్తే వారికి రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అదేవిధంగా సంవత్సరానికి 1000 కట్టుకుంటే ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే మరో 20 లక్షలు వచ్చే అవకాశం ఉందని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# అలుపెరుగని కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ తిరందాసు గోపి...

● ఎంఏ ఇక్బాల్





**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 20:**సిపిఎం జిల్లా నాయకులు బుధవారం రోజున సిపిఎం నల్గొండ ఉమ్మడి జిల్లా నాయకుడు యాదాద్రి భువనగిరి జిల్లా కార్మిక ఉద్యమ నాయకుడు కామ్రేడ్ తీరం దాసు గోపి ఏడవ వర్ధంతి సభ ఆలేరు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది సిపిఎం ఆలేరు పట్టణ మండల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా నాయకులు ఎం ఏ ఇక్బాల్ మాట్లాడుతూ..తిరందాసు గోపి నిరంతరం పేద ప్రజల కోసం కార్మికుల కోసం ఆలోచించే వ్యక్తి అని నూతనంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడిన తర్వాత ఈ జిల్లాలో బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణం కోసం కృషి చేశారని ఆయన ఈ జిల్లాలో కార్మికులతో మమేకమై అనేక పోరాటాలు నిర్వహించి కార్మికుల హక్కుల సాధన కోసం ఎంతో కృషి చేశారని వారి పోరాట స్ఫూర్తితో నేడు మనం ముందు కు సాగవలసిన ఉందని కార్మికులు పేదలు అన్ని వర్గాలను సమాయత్తపరిచి భవిష్యత్ కాలంలో బలమైన మార్క్సిస్టు ఉద్యమం బలమైన కార్మిక ఉద్యమం నిర్మించడమే కామ్రేడ్ గోపికి నిజమైన నివాళి అని అన్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థిగా ఎండి జహంగీర్ గెలుపు కోసం కార్మికులు కర్షకులు పేదలు అందరినీ ఐక్యపరిచి ఈ పార్లమెంట్ ఎన్నికలలో సిపిఎం పార్టీ బలాన్ని చూపించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ సిఐటియు జిల్లా నాయకులు మోరిగాడి రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జూకంటి పౌలు ఘనగాని మల్లేష్, తాళ్లపల్లి గణేష్, చేన్న రాజేష్, బొమ్మకంటి లక్ష్మీనారాయణ భువనగిరి గణేష్, కటకం సుదర్శన్, వడ్డేమాన్ బాలరాజు, మొరిగారి అశోక్, మోరిగాడి అంజయ్య బొప్పిడి యాదగిరి, మొగిలిపాక కృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ఈర్ల ముత్యాలు బోడ హనుమంతు, శివ, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అరోమా వెజ్ మరియు నాన్ వెజ్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం



**సికె న్యూస్ ప్రతినిధి (రాజ్ కుమార్)**ఎల్బీనగర్ నియోజకవర్గం లో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పక్కన పోస్ట్ ఆఫీస్ దగ్గర అరోమా వెజ్ మరియు నాన్ వెజ్ టిఫిన్స్ రెస్టారెంట్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర రెడ్డి మాజీ కార్పొరేటర్ లక్ష్మి ప్రసన్న, రామ్మోహన్ గౌడ్ రాజశేఖర్ రెడ్డి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం..

● పి. డి. ఎస్.యు - పి.వై.ఎల్





**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 20:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం యాసోజి గూడెం గ్రామంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ..భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా,భారతదేశ విముక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను భారత జాతికి అంకితం ఇచ్చారు.ఉరితాడును ముద్దాడి అమరులయ్యారు.భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో యువత యువజన పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.అమెరికా,రష్యా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.దేశంలో రోజురోజుకీ మతోన్మాదం, ఫాసిజం పెరుగుతుంది అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో విఫలం అయ్యాయన్నారు. ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారి పడుతున్నారన్నారు. సమానత్వం, సమ సమాజ కోసం జరుగుతున్న పోరాటంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు.సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం దోపిడీ, పీడన లేని నూతన వ్యవస్థ కోసం యువతీ యువకులు తిరుగుబాటుకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.భగత్ సింగ్,రాజు గురు సుఖదేవ్ ల వర్ధంతులను పి.డి.ఎస్.యూ.-పి.వై.ఎల్. ఆధ్వర్యంలో గ్రామగ్రామాన, వాడవాడనా జరపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు గూడెం నరేష్, గొల్లపల్లి రాజు,కొండే బీరయ్య, ఆసర్ల స్వామి,బర్ల పరుశురామ్,గూడెం నరసింహులు గూడెం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూమి హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయాలి




● జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య మార్చి 20:అటవీ భూమి హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన జిల్లా స్థాయి అటవీ పరిరక్షణ కమిటీ సమావేశంలో అటవి పరిరక్షణ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ చింతలపాలెం లో ఉన్న డిస్-రిజర్వ్ చేయబడిన భూమి, ఫీల్డ్ లో రిజర్వ్ చేయబడిన భూములను గుర్తించి వాటికి సరిహద్దులు పెట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అటవీ భూములకు హద్దులు లేకపోవడం వలన గ్రామస్తులు అటవీ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని కావున ఫారెస్ట్, రెవెన్యూ, పోలీస్ అధికారులు అటవీ భూముల సంరక్షణ పై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్, రెవెన్యూ, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి అటవీ రెవెన్యూ ప్రాంతాలను గుర్తించి సరిహద్దులను నిర్ణయించాలని కలెక్టర్ తెలిపారు ప్రాంతాన్ని గుర్తించడం ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కృష్ణ నదిలోని మట్టిని అక్రమంగా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని అట్టి వారిపై తడి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అటవీ, మైనింగ్, రోడ్డు రవాణా, రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఇట్టి వారిపై అటవీ హక్కుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అలాగే ఎలాంటి పనులు చెల్లించకుండా అనధికారికంగా నడిచే వాహనాలపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట ఆర్టీవో సురేష్ రెడ్డి కి కలెక్టర్ ఆదేశించారు. జాన్ పహాడ్ దగ్గరలో ఉన్న పసుపు బోర్డు అడవి ప్రాంతంలో సాగర్ కాలువకు ఇరువైపులా ఉన్న అటవీ భూములలో సాగర్ నీటిని అక్రమంగా తరలించి అటవీ భూముల ఆక్రమణకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పోలీసుల అధికారుల సహకారంతో భూములను తిరిగి స్వాధీనం చేసుకొనుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ముందుగా కన్వీనర్ మరియు జిల్లా అటవీ అధికారి వి. సతీష్ కుమార్, సూర్యాపేట జిల్లాలోని ఉన్న అటవీ ప్రాంతం మరియు జిల్లాలోని అడవి ప్రాంతం గురించి మరియు అడవుల సంరక్షణలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి వాటి యొక్క చాయ చిత్రాలను చూపిస్తూ వివరించారు.

ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే , జాయింట్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డి టి డబ్ల్యూ ఓ శంకర్, ఆర్టీవో సురేష్ రెడ్డి, జిల్లా మైనింగ్ అధికారి సుధాకర్ రెడ్డి, తాసిల్దార్ టి సురేందర్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 20,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కొత్తగూడెం గ్రామ పంచాయతీలో ముసలమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా 07 మండలాల స్థాయి (కరకగూడెం, పినపాక, తాడువాయి, మంగపేట, గుండాల, ఆళ్లపల్లి, ఏటూరు నాగారం,) మండలాల క్రీడాకారులకు నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు లిసయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావం పెంపొందిస్తాయని అన్నారు. అలాగే క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు..
ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎర్రం పొట్టయ్య, తోలెం ప్రవీణ్, కొమరం నాగేష్, తోలెం సీతారాములు, తోలెం హరినాధం, కార్యకర్తలు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## బీజేవైఎం జిల్లా కార్యదర్శి గా రేగురి అమరెందర్ ఎన్నిక.




సికె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చు 20. భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా సెక్రటరీగా వలిగొండ మండల కేంద్రంకు చెందిన రేగురి అమరేందర్ ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా వారికి జిల్లా అద్యక్షులు పాశం భాస్కర్, బీజేవైఎం జిల్లా అద్యక్షులు పట్నం కపిల్ నియామక పత్రం ను వారికి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వలిగొండ మండల అద్యక్షులు బోల్ల సుదర్శన్,పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగ స్వామి ,జిల్లా సెక్రటరీ కొప్పుల యాదిరెడ్డి,అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య,మాజీ మండల అద్యక్షులు నాగెల్లీ సుధాకర్ గౌడ్ సీనియర్ నాయకులందరికీ ధన్యవాదములు తెలియజేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తానని గ్రామాల్లో పార్టీ పటిష్టతకు పని చేస్తానని,పార్టీ పిలుపు మేరకు పని చేస్తానని వారు అన్నారు

## యువత స్వశక్తితో ముందుకు సాగాలి..

సీనియర్ జర్నలిస్ట్ సాగర్



సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 20 :యువత స్వశక్తితో ముందుకు సాగాలని సీనియర్ జర్నలిస్ట్ దూడల సాగర్ అన్నారు.బుధవారం బహుపేట స్టేజి సమీపంలో పంజాల విజయ్ నూతనంగా టీ పాయింట్ ప్రారంభించగా ఆయన పాల్గొని మాట్లాడుతూ..నేటి ఆధునిక సమాజంలో పోటీ తత్వాన్ని ఎదుర్కోవాలంటే ఇతరులపై ఆధారపడకుండా యువత తన కాళ్లపై తాను బతికేందుకు స్వసక్తితో ముందుకు కొనసాగాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన భద్రాచలం కాంగ్రెస్ నాయకులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 20,తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాచలం కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ ( ఆర్ కె), కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జిందా. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దొడ్డిపట్ల కోటేష్, మహమ్మద్ జిందా తో మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించాలని ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, ఒక సైనికుడిలా పనిచేయాలని వారికి సూచించారు.

## BJYM జిల్లా కార్యదర్శి గా ఎంపికైన మండల కేంద్రంకు చెందిన రేగురి అమరెందర్




సికె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చు 20. భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా సెక్రటరీగా వలిగొండ మండల కేంద్రంకు చెందిన రేగురి అమరేందర్ ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా వారికి జిల్లా అద్యక్షులు పాశం భాస్కర్, %దీజీవీ% జిల్లా అద్యక్షులు పట్నం కపిల్ నియామక పత్రం ను వారికి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వలిగొండ మండల అద్యక్షులు బోల్ల సుదర్శన్,పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగ స్వామి ,జిల్లా సెక్రటరీ కొప్పుల యాదిరెడ్డి,అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య,మాజీ మండల అద్యక్షులు నాగెల్లీ సుధాకర్ గౌడ్ సీనియర్ నాయకులందరికీ ధన్యవాదములు తెలియజేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తానని గ్రామాల్లో పార్టీ పటిష్టతకు పని చేస్తానని,పార్టీ పిలుపు మేరకు పని చేస్తానని వారు అన్నారు

## ఐటీసీ రోటరీ క్లబ్ స్థానిక మహిళలకు చేయూత నివ్వాలి. -సుజాత.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 20,సారపాక ఫౌండేషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షురాలు కందులు సుజాత మాట్లాడుతూ బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ అనుబంధ సంస్థ రోటరీ క్లబ్ ఇన్ భద్ర ఈ ప్రాంత పేద మహిళలకు సహాయ సహకారాలు చేయూతను ఇవ్వాలని భద్రాద్రి మహిళా వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు కందుల సుజాత కోరారు.
ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఉంటూ కాలుష్యం ఇతర ప్రభావాలను భరిస్తున్న మహిళలకు ఈ ప్రాంత వాసులకు ఐటిసి రోటరీ ఆర్థికంగా ఆదుకోవాలని మహిళలందరూ తన కాళ్లపై వారి నిలబడే విధంగా సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళ లు, సభ్యులు పాల్గొననున్నారు.

## బి.ఎం.ఆర్.ఎస్ స్కూల్ లో ఘనంగా సైన్స్ ఫేర్ కార్యక్రమం



సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 20:యాదాద్రి భువనగిరి
చెంగిచర్ల లోని బి.ఎం.ఆర్.ఎస్ స్కూల్ లో సైన్స్ ఫేర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమనికి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నెమ్మని సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.విద్యార్థులు తయారు చేసిన అయోధ్య శ్రీరామ మందిరం, సమ్మక్క, సారక్క ల గద్దెలు, ఇతర ప్రాజెక్ట్ మొదలగు ఎక్సిబిశన్స్ ప్రదర్శనను తిలకించిరు.విద్యార్థులు సీత రాముల వేషధారణ ధరించారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం మాట్లాడుతూ..సైన్స్ ఫేర్ కార్యక్రమంలో బిఎంఆర్ఎస్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చారనీ,సైన్స్ ఫేర్ లో విద్యార్థులు తమలోని నైపుణ్యం,ప్రతిభను వెలికి తీయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఎం ఆర్ ఎస్ స్కూల్ చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి,డైరెక్టర్ బొప్పిడి జయంత్ రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మొక్కలు నరికించిన వాళ్లతోనే మొక్కలు నాటించిన గ్రీన్ భద్రాద్రి.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 20,
కొన్నిరోజుల క్రితం చర్ల రోడ్డులోని బజాజ్ షోరూం ముందు, పది సంవత్సరాల క్రితం గ్రీన్ భద్రాద్రి వారు నాటిన, పొగడ మొక్కలు వృక్షాలుగా ఎదిగినవాటిని, మూడు చెట్లను అతి కిరాతంగా నరికించిన సత్య నారాయణ రెడ్డి అనే వ్యక్తి తోనే, కడియం నర్సరీ నుండి మూడు సంవత్సరాల వాయుస్సు కలిగిన, పది అడుగుల ఎత్తు ఉన్న మూడు మొక్కలను తెప్పించి నటించటం జరిగింది. అంతే కాక త్వరలో గ్రమ పంచాయతి సెక్రెటరీచే అపరాద రుసుం కట్టిస్తామని, మొక్కలు నరికిన వారు ఎంతటి వారైన విడిచిపెట్టేది లేదని, మీ ఇంటి ముందు లేదా షాప్స్ ముందు ఉన్న మొక్కలను బ్రతికించటానికి మాకు సహకరించండి, ఆ మొక్కలు మికు భద్రాచలం ప్రజలకు చక్కటి ప్రాణ వాయువుని ఇస్తాయని అలా కాక, విచక్షణా రహితంగా మొక్కలు నరికితే ఖచ్చితంగా తాగు చర్యలు తప్పవని గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు బెల్లంకొండ రాంబాబు ఒక ఈ సందర్భంగా తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు బెల్లంకొండ రాంబాబు కార్యదర్శి శ్రీరంగం సంపత్ గౌరవాధ్యక్షుల్ను డా. గొళ్ళ భూపతి రావు, బోనాల నాగ సూర్య నారాయణ, కామిశెట్టి కృష్ణార్జున రావు,స్థానిక షాపు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచుల్లో ఆటోలో ప్రయాణికులు

● నిబంధనలకు విరుద్ధంగా ఆటోలో ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు
● ఎస్సై రామఆంజనేయులు




సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 20:మఠంపల్లి మండల పరిధిలోని పరిమితికి మించి ఆటోలో ఎక్కువ మొత్తంలో ప్రయాణికులులను ఎక్కించుకొని నిర్లక్ష్యంగా, ప్రమాదకరంగా ఆటోలను నడిపితే కఠిన చర్యలు తప్పువు అని ఎస్ఐ రామాంజనేయులు అన్నారు. అట్టి నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తున్న రెండు ఆటోలను బుధవారం పట్టుకొని కేసు నమోదు చేసారు. ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎవరైనా ఆటో డ్రైవర్స్ నిబంధనలు కి విరుద్ధంగా వ్యహరించి ప్రయాణికుల భద్రతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకొనబడుననీ అన్నారు.

## రింగుడు బిల్లా ....రూపాయి దండా

హోలీ పండుగకు ముందే మొదలయ్యే జాజిరి కొత్త సందడి....



సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 20 :రింగుడు బిల్లా రూపాయి దండ.. దండ కాదురా దామర మొగ్గ... గుండు పోయి గండిమీద మోతలు పెట్టే..కోతి పుట్టుడు ఎందుకు.. కొమ్మలెక్కెందుకు అంటూ వెన్నెల వెలుగుల్లో జాజిరి జాటలు మొదలయ్యాయి. హోలీ పండుగకు ముందే మొదలయ్యే జాజిరి కొత్త సందడిని తీసుకువస్తుంది.తొమ్మిది రోజులపాటు పిల్లలు పెద్దలు అనే తేడా లేకుండా.. కుల మతాలకతీతంగా ఆడుకునే కాముడీ పాటలతో ప్రతి వీధి సందడి నెలకొంటుంది.మగ పిల్లలు కోలాలతో.. ఆడపిల్లలు చప్పట్లతో ప్రశాంతమైన పాటలు పాడుతూ..ఇంటింటికి తిరుగుతూ సందడి చేస్తారు. తొమ్మిది రోజులపాటు సేకరించిన వార్డులు వడ్లు, మక్కలు, బియ్యం వంటివి ఆఖరి రోజున షావుకారి దగ్గర అమ్మడం.. వచ్చిన డబ్బులతో తెల్లవారి హోలీ పండుగ జరుపుకోవడం మజానిస్తుంది

# హైకోర్టు షోకాజుకు స్పందించరు - స"హ" దరఖాస్తుకు సమాచారమివ్వరు

**ప్రజా ప్రయోజనం "లేనట్టుగా" ఉందని చెప్పిన పి.ఐ.ఓ**

**తప్పించుకోవడానికే సెక్షన్ 8(1)(జె)ను అడ్డు పెడుతున్నరు**

**ఇన్ని తెలిసిన పిఐఓ కి నెల రోజుల నిబంధన గురించి తెలియదా?**

**భద్రాద్రి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో నీరుగారుతున్న స"హా" చట్టం**

**షోకాజుకు భాధ్యత తమది కాదన్న రాష్ట్ర కార్యాలయాలు మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయం**



**సి కె న్యూస్ (భద్రాద్రి కొత్తగూడెం) మార్చి 20:** సమాచార హక్కు చట్టం వచ్చి రెండు దశాబ్దాలు కావస్తున్నా ఇంకా చట్టం నిబంధనలపై అధికారులకు కనీస అవగాహన ఉండడం లేదు. నిజానికి అవగాహన లేదని చెప్పడం కంటే చట్టంలోని నిబంధనలకు వక్ర భాష్యం చెబుతూ సమాచార హక్కు చట్టాన్ని పక్కదారి పట్టిస్తున్నారని చెప్పడం సబబుగా ఉంటుంది. సెక్షన్ 8(1)(జె)ని సమాచారం ఇవ్వకుండా తప్పించుకోవడానికి విరివిగా ఉపయోగిస్తున్నారు కొందరు పౌర సమాచార అధికారులు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో 104 డ్రైవరుగా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న కె.శంకర్ అనే వ్యక్తిని సరైన కారణాలు లేకుండా విధుల్లోనుండి తొలగించారు. ఈ విషయంలో పోయినేడాది మార్చి నెలలో తనను అన్యాయంగా ఉద్యోగం నుండి తొలగించారని తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ కేసులో వైద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ భద్రాద్రి జిల్లా కలెక్టర్ మరియు భద్రాద్రి జిల్లా వైద్య శాఖ అధికారులకు హైకోర్టు షోకాజులు ఇచ్చింది. సంవత్సరం దాటినా ఇప్పటివరకూ ఈ కేసులో ప్రతివాదులుగా ఉన్న ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్ ఆఫ్ హెల్త్, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు తెలంగాణ ఉన్నత న్యాయస్థానంలో ఏం చెప్పారన్నది బాధితుడికి ఇప్పటివరకూ తెలియలేదు. కేసు ముందుకు కదలక పోవడంతో అసలు హైకోర్టు ఇచ్చిన షోకాజు నోటీసులకు అధికారులు సమాధానం ఇచ్చారా లేదా అని తెలుసుకోవడం కోసం జిల్లాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త అయిన గంగాధర కిశోర్ కుమార్ ను కలిసి సహాయం కోరాడు. దీని విషయమై అతను ప్రిన్సిపల్ సెక్రటరీ హైదరాబాద్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ హైదరాబాద్, భద్రాద్రి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయాలకు ఏకరూప సమాచార దరఖాస్తును చేశాడు. దరఖాస్తులో ఈ కేసుకు సంబంధించిన సమాచారం ఇవ్వడంలో బాధితుడికి ఎలాంటి అభ్యంతరం లేదని అదేవిధంగా కేసుకు సంబంధించిన సమాచారం విషయంలో కోర్టు ఏ విధమైన నిషేధం విధించలేదని కాబట్టి కేసు విషయంలో అందుబాటులో ఉన్న సమాచారం ఇవ్వాలని కోరాడు.

**సెక్షన్ 8(1)(జె) లో ఏముంది?**

"ప్రజా కార్యకలాపాలు, ప్రజా ప్రయోజనాలతో నిమిత్తం లేని వ్యక్తిగత సమాచారం. వ్యక్తుల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసి అవాంఛనీయ అవకాశం కల్పించే సమాచారం. విశాల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ తరహా సమాచారాల వెల్లడి ఉచితమేనని కేంద్ర పౌర సమాచార అధికారి లేక రాష్ట్ర పౌర సమాచార అధికారి లేక అప్పీలేట్ అధికారి భావిస్తే ఈ తరహా సమాచారాలను కూడా వెల్లడి చేయవచ్చు. పార్లమెంటుకు లేక రాష్ట్ర శాసన సభకు అందించదగిన ఎలాంటి సమాచారాన్ని అయినా ఏ వ్యక్తికైనా అందించవచ్చు." ఇదీ సెక్షన్ 8(1)(జె) యొక్క సారాంశం. దీన్ని పౌర సమాచార అధికారి తమకు అనుకూలంగా మలుచుకుని సమాచారాన్ని నిరాకరిస్తున్నారు. ఇక్కడ ప్రజా కార్యకలాపాలు, ప్రజా ప్రయోజనాలతో నిమిత్తం లేని వ్యక్తిగత సమాచారం ఏముందో పౌర సమాచార అధికారిగా ఉన్న ఏఓ చెప్పాలి. ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని విధుల్లో నుండి తొలగించిన కేసులో హైకోర్టు ఇచ్చిన నోటీసుకు సమాధానం ఇచ్చారా లేదా అనే విషయం ఎవరి వ్యక్తిగత జీవితంలోకి తొంగి చూస్తుంది? పిటిషనర్ అయిన వ్యక్తికి తన కేసుకు సంబంధించిన వివరాలు తెలుసుకునే హక్కు తప్పకుండా ఉంటుంది. సదరు ఉద్యోగి సమాచారం ఇవ్వడం వలన తనకు ఎలాంటి ఇబ్బందీ లేదని స్పష్టం చేసిన తర్వాత కూడా సమాచారాన్ని అడ్డుకోవడం కేవలం జరిగిన తప్పులు కప్పి పుచ్చుకోవడానికి అని ఎవరికైనా అర్థమవుతుంది. అయితే ఎవరిని రక్షించుకోవాలని పౌర సమాచార అధికారి ప్రయత్నిస్తున్నారో తెలియాల్సి ఉంది.

**దరఖాస్తుదారుడి అభిప్రాయం:**

నిబంధనలకు విరుద్ధంగా ఉద్దేశ్య పూర్వకంగానే పౌర సమాచార అధికారి సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 8(1)(%ఐ%) ని అడ్డు పెట్టుకొని సమాచారాన్ని నిరాకరిస్తున్నారు. ప్రస్తుత కేసులోని ప్రజా ప్రయోజనాన్ని పౌర సమాచార అధికారి ఏ విధంగా అంచనా వేస్తున్నారు? ప్రజా ప్రయోజనం లేనట్టుగా ఉందని చెప్పడం వల్ల ఆయన వ్యక్తిగత అభిప్రాయాన్ని స"హ" దరఖాస్తుకు అంటగడుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఇకపోతే సహ దరఖాస్తుకు ఇచ్చిన సమాధానం ఈ కేసులో బాధితుడికి జరిగిన అన్యాయంలో పౌర సమాచార అధికారిగా ఉన్న జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయం ఏ.ఓ పాత్ర పై అనుమానాలు రేకెత్తించేలా ఉంది. ప్రిన్సిపల్ సెక్రటరీ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో ఉన్న పౌర సమాచార అధికారులెవరికీ అడ్డురాని సెక్షన్ 8(1)(%ఐ%) జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయంలో పౌర సమాచార అధికారిగా ఉన్న ఏ.ఓ కు అడ్డురావడం విడ్డూరమే. ఇలాంటి సమాధానాల ఇవ్వడం అంటే కార్యాలయంలో ఏదో తప్పు జరుగుతుందని స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లే అవుతుంది. అసందర్భంగా అవగాహన లేకుండా ఇచ్చే ఇలాంటి సమాధానాలు పరిస్థితులను మరింత జఠిలం చేస్తాయి. ఇప్పటికే జిల్లా వైద్య శాఖలో ఎన్నో అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. అన్నిటికీ సమాధానం చెప్పాల్సిన అవసరం అధికారులకు ఉంటుంది. నిబంధనలకు వక్ర భాష్యం చెప్పి ఎన్నో రోజులు తప్పించుకోలేరు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికైనా సిద్ధంగా ఉన్నాను. ప్రస్తుత సహ చట్టం నిబంధనలు అనుసరించి మొదటి అప్పీలు చేస్తా. తప్పు సరిదిద్దుకోవడానికి పౌర సమాచార అధికారికి ఉన్న చివరి అవకాశం ఇది. ఈ అవకాశాన్ని పౌర సమాచార అధికారి సద్వినియోగం చేసుకుంటారనే అనుకుంటున్నాను.

–గంగాధర కిశోర్ కుమార్, అంతర్జాతీయ మానవ హక్కులు మరియు నేర నిరోధక సంస్థ శాశ్వత సభ్యులు

# అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన: జిల్లా కలెక్టర్



**ఖమ్మం, మార్చి 20 సి కె న్యూస్ :** బుధవారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పెద్దతాండ, మద్దులపల్లి అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పిల్లలు ఎంతమంది ఉన్నది, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో స్టోర్స్ ను తనిఖీ చేసి, సామాగ్రి నిలువను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం నుండి ఇస్తున్న గుడ్ల నాణ్యతను పరిశీలించారు. గుడ్ల బరువు ను తూకం వేయించారు. అగ్రిమెంట్ ప్రకారం గ్రుడ్ల బరువు వుండేలా చూడాలన్నారు.

అనంతరం పొన్నెకల్ వద్ద పురోగతిలో ఉన్న ఖమ్మం సూర్యాపేట హైవే రోడ్డు పనులను కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు విస్తరణలో విద్యుత్ స్తంభాల పనులు పూర్తయినట్లు ఒకవైపు రోడ్డు పనులు కొనసాగుతున్నట్లు, నెలాఖరుకు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, రేడియం స్టిక్కర్లు ప్రదర్శించాలని అన్నారు.

ఈ సందర్భంగా శిక్షణా సహాయ కలెక్టర్ యువరాజ్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, నేషనల్ హైవే ఇఇ యుగంధర్ రావు, అధికారులు తదితరులు ఉన్నారు.

## కేపీ కొండారెడ్డిని పరామర్శించిన చెవిరెడ్డి....




**సి కె న్యూస్ ఒంగోలు మండల ప్రతినిధి రవికుమార్**

గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు, మార్కాపురంలోని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డిని పరామర్శించిన ఒంగోలు వైఎస్ఆర్సీపీ పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి....

వారి వెంట గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, యర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాడిపత్రి చంద్రశేఖర్, సంతనూతలపాడు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్, రాష్ట్ర ఏపి ఐసిసి అధ్యక్షులు జంకే వెంకటరెడ్డి, కేపీ కృష్ణ మోహన్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు ఉన్నారు....

## ఎంగేజ్మెంట్ వేడుకకు హాజరైన మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం / తల్లాడ మార్చి 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ మేనల్లుడు వినోద్ ఎంగేజ్మెంట్ వేడుక బుధవారం చింతకాని మండలం పోద్దుటూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మల్లికార్జునరావు దంపతులు, మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి సత్యవతి, రమేష్ దంపతులు హాజరై కాబోయే వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**రాష్ట్రంలో రెడ్డిల అభ్యున్నతికై సీఎం రేవంత్ రెడ్డి గారు ఆలోచన చేసి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల పేద మధ్యతరగతి రెడ్డి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా రెడ్డి సంఘం నాయకులు యాస లక్ష్మారెడ్డి గారు పేర్కొన్నారు రెడ్డి కార్పొరేషన్ కు ప్రత్యేక నిధులు కేటాయించి రెడ్డి కుటుంబాలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,రాజగోపాల్ రెడ్డి, బీర్ల ఐలయ్య,కుంభం అనిల్ కుమార్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు జిల్లాల శేఖర్ రెడ్డి,అనంతరెడ్డి,తుమ్మల నర్సిరెడ్డి,నాగం లక్ష్మారెడ్డి,నోముల వెంకటరెడ్డి,యాస కిరణ్ రెడ్డి ,గోవర్ధన్ రెడ్డి ,సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి: జిల్లా కలెక్టర్



**ఖమ్మం, మార్చి 20:** పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ రఘునాధపాలెం మండలం జగ్యాతండా, చెరువుకొమ్ము తండా, వేపకుంట్ల, చింతగుర్తి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, అందులోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌలిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి వసతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

కలెక్టర్ తనిఖీ సందర్భంలో తహసీల్దార్ విల్సన్, ఎంపిడిఓ అశోక్ కుమార్, పీఆర్ ఇఇ వెంకటరెడ్డి, ఎంఇఓ శ్రీనివాస్, ఎఇ విశ్వనాథ్, ఎంపిఓ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పిస్తున్న ప్రకాశం జిల్లా పోలీసులు



**ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తున్న పోలీసులు**

త్వరలో జరగబోవు ఎన్నికల నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి, ఐపియస్., ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది గ్రామాలను సందర్శించి గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులను అధ్యయనం చేసి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ప్రతీ ఒక్కరు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలు, కాలనీలలో ఎన్నికల వేళ గొడవలు/అల్లరులు మరియు సమస్యలకు దూరంగా ఉండాలని, గ్రామాలలో అందరూ సోదరభావంతో మెలగాలని, సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేలా అందరు సహకరించాలని పోలీసులు కోరారు.

ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలియచేసారు.

## మానవత్వం చాటుకున్న కోట్యా నాయక్ బాణోత్ యు యస్ ఏ



**సి కె న్యూస్ :**ఖమ్మం జిల్లా కూసుమంచి గ్రామానికి చెందిన పసల రాములు(75) పసల ఎలమంచమ్మ(73) ఈ ఇద్దరూ గత కొన్ని సంవత్సరాల నుండి పక్షవాతంతో ఇల్లు గడవని పరిస్థితుల్లో జీవనం కొనసాగిస్తున్నా విషయం ఉపేందర్ నాయక్ బాణోత్ పంచాయతీ కార్యదర్శి బానోత్ కోట్యా నాయక్ %ళిఖ.ూ.ూరి% కు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన కోట్యా నాయక్ వారికి నిత్యావసర సరుకుల ను ఉపేందర్ బాణోత్ ధ్యారా వారి కుటుంబానికి అందజేశారు. మాపై దయవుంచి సహకరించిన కో ట్యా నాయక్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ సర్పంచ్ భద్రం మరియు కాంగ్రెస్ యూత్ లీడర్ జనార్ధన్ మరియు ధర్మ తండ పంచాయతీ సెక్రెటరీ బానోత్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు...

# సూపర్ స్టార్ ని డైరెక్ట్ చేయబోతున్న అగ్ర హీరో కొడుకు?



ప్రియాంక మోహన్ చీరకట్టు లుక్



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ జోసెఫ్ కుమారుడు జేసన్ సంజయ్ డైరెక్టర్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ లో జాసన్ ఓ సినిమా చేస్తున్నారు. గతేడాది ఆగస్టులోనే దీనికి సంబంధించిన ప్రకటన వచ్చింది. కానీ అప్పటి నుంచి ఈ ప్రాజెక్ట్ కు సంబంధించి ఎలాంటి అప్డేట్ బయటకు రాలేదు. ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఎక్కడి దాకా వచ్చింది?, షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ అవుతుంది?, సినిమాలో హీరో ఎవరు? అనే విషయాల గురించి ఎలాంటి సమాచారం లేదు. అయితే ఇప్పుడు ఉన్నట్టుండి జాసన్ సంజయ్ వార్తల్లోకి వచ్చింది. ఇందులో ఓ స్టార్ హీరో నటించబోతున్నట్లుగా రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి. జేసన్ సంజయ్ దర్శకత్వంలో తెరకెక్కబోతున్న ఫస్ట్ మూవీలో మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ హీరోగా నటించబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం దుల్కర్ తో చర్చలు జరుగుతున్నాయని, ఆయనకు స్క్రిప్ట్ కూడా బాగా నచ్చిందని తమిళ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే ఇది ఓ క్రేజీ ప్రాజెక్ట్ గా మారే అవకాశం ఉంది. తెలుగు, తమిళ, హిందీ చిత్రాల్లో నటిస్తున్న దుల్కర్.. పాన్ ఇండియా వైడ్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. అలాంటి హీరోని ఇప్పుడు విజయ్ కొడుకు తన డెబ్యూ మూవీకే డైరెక్ట్ చేయబోతున్నారని వార్తలు రావడం అందరిలో ఆసక్తిని కలిగిస్తోంది. అయితే దీనికి సంబంధించి అధికారిక ధృవీకరణ రావాల్సి ఉంది.

విజయ్ పెద్ద కొడుకు జేసన్ సంజయ్, 2009లో 'వెట్టైక్కారన్' మూవీలో తన తండ్రితో కలిసి 'నాన్ అడిచా' పాటలో కనిపించాడు.

ప్రస్తుతం అతని వయస్సు 23 ఏళ్లు. తండ్రి బాటలోనే హీరోగా ఎంట్రీ ఇస్తాడని ఫ్యాన్స్ భావించారు. 'ఉప్పెన' తమిళ రీమేక్‌తో నటుడిగా మారతాడని అప్పట్లో రూమర్స్ వచ్చాయి. అయితే అతను మాత్రం తనకు నటన కంటే, దర్శకత్వంపై ఎక్కువ ఆసక్తి ఉందని స్పష్టం చేశాడు. అందుకే టొరంటో ఫిల్మ్ స్కూల్ లో ఫిల్మ్ ప్రొడక్షన్ డిప్లొమా కంప్లీట్ చేసి, అటు నుంచి లండన్ లో స్క్రీన్ రైటింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. నాలుగేళ్ల క్రితం 'సిరి' అనే షార్ట్ ఫిల్మ్‌కి దర్శకత్వం వహించాడు. జేసన్ సంజయ్ మొదటి హీరో విజయ్ సేతుపతి అని, దర్శకుడిగా తనను తాను నిరూపించుకున్న తర్వాతే తన తండ్రితో సినిమా చేస్తానని సంజయ్ నమ్మకంగా ఉన్నాడని అప్పట్లో ఆయన గ్రాండ్ ఫాదర్ తెలిపారు. ఈ క్రమంలోనే ఇప్పుడు సంజయ్ మెగా ఫోన్ పట్టుకొని పూర్తి స్థాయి డైరెక్టర్ గా సినిమా చేయబోతున్నారు. ఇందులో దుల్కర్ సల్మాన్ హీరోగా నటించకపోతే, ధృవ్ విక్రమ్ ప్రధాన పాత్ర పోషించే అవకాశం ఉందనే టాక్ కూడా ఉంది. డైరెక్టర్ శంకర్ కుమార్తె అదితి హీరోయిన్ గా నటిస్తారని, ఏఆర్ రెహమాన్ తనయుడు ఏఆర్ అమీన్ ఈ చిత్రానికి సంగీతం సమకూర్చనున్నారనే రూమర్స్ కూడా ఉన్నాయి. దుల్కర్ సల్మాన్ విషయానికొస్తే, ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ తో బిజీ బిజీగా ఉన్నారు. తెలుగులో వెంకీ అట్లూరి దర్శకత్వంలో 'లక్కీ బాస్కర్' అనే చిత్రంలో నటిస్తున్నారు. లెజండరీ డైరెక్టర్ మణిరత్నం - యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'థగ్ లైఫ్' సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

## బజార్ మ్యాగజైన్‌లో శ్రద్ధా కపూర్ సిజిల్స్




## మిల్కీ అందాలతో మతులు చెడగొడుతోంది



మిల్కీ అందాలతో మతులు చెడగొడుతోంది... తమన్నాకు రీప్లేస్‌మెంట్‌లా కనిపిస్తోంది! ఇంతకీ ఎవరీ భామ అంటే.. ? హిమచల్ బ్యూటీ రుహానీ శర్మ. శీతల ప్రదేశం నుంచి ఉష్ణ మండలం అయిన సౌతిండస్ట్రీలో ఈ భామ అనూహ్య విజయాలు సాధించింది. కథానాయికగా కెరీర్ ఆరంభం చిన్న హీరోల సరసన నటించినా కానీ.. నటిగా తనదైన ముద్ర వేయడంతో ఇప్పుడు క్రేజీ ప్రాజెక్టుల్లో అవకాశాలు అందుకుంటోంది.

తాజాగా రుహానీ షేర్ చేసిన ఓ సెల్ఫీ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఇందులో రుహానీ టూపీస్ లో దర్శనమిచ్చింది. టాప్‌లో అందమైన ఫ్లోరల్ డిజైన్.. ఎరుపురంగు పరికిణీలో రుహానీ శృంగర రసరమ్య నాయికను తలపించింది. ఆ చేతికి చుట్టిన కంకణాలు.. మెడలో పొందిగ్గా అమరిన హారం.. ఈ లుక్ గుండెల్ని టచ్ చేస్తోంది. రుహానీ నటించిన తదుపరి చిత్రం ఆపరేషన్ వేలెంటైన్. వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఇందులో వైమానిక దళ అధికారిణిగా రుహానీ కనిపించనుంది. ఇలాంటి ఛాలెంజింగ్ రోల్ లో అవకాశం దక్కినందుకు రుహానీ ఉబ్బితబ్బిబ్బవుతోంది. ఈ పాత్ర కోసం పలువురు యుద్ధ వీరులను పరిశీలించానని చెబుతోంది.